విశాలాంధ్ర శ్రీకాకుళం

శుక్రవారం 10, అక్టోబర్, 2025

ఆర్డీవోతో కలసి ఆకస్మిక తనఖీ చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్

విశాలాంధ్ర - హిరమండలం/పాతపట్నం : గురువారం పాతపట్నం మండలం కాగువాడ మహాత్మా జ్యోతి రావ్ పూలే బాలికల గురుకుల పాఠశాలలో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు టెక్కలి ఆర్డిఓ ఎం.కృష్ణమూరితో ఆకస్మికంగా తనఖీ చేయడం జరిగింది. .రెగ్యులర్, ఒప్పంద ఉద్యోగులు సమయ పాలన పాటించాలని తెలిపారు. అలాగే విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలోనే విద్యార్థుని లకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. అక్కడ వసతి, భోజనం ఇతర సమస్యలను గురించి విద్యార్థుల్ని అడిగి తెలుసుకున్నారు.

ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేయాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని సేకరణ చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ధాన్యం సేకరణ పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం సేకరణ సీజన్ రానున్న నేపథ్యంలో ధాన్యం సేకరణకు సమయం ఉన్నందు వలన గ్రామ, మండల స్థాయిలో సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం సేకరణ ఆలస్యం లేకుండా చూడాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని సేకరణ చేయాలని ఆదేశించారు. పంటలు పండిన తర్వాత వర్షాలు వస్తే రైతులకు టార్పాలిన్లు అందేటట్లు చూడాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ క్రాప్ ఎంత అయ్యిందని కలెక్టర్ వ్యవసాయ శాఖ జెడిని

అడుగగా ఉద్యానవన, వ్యవసాయ శాఖలు కలిపి 5 లక్షలు అయినట్లు జెడి కలెక్టర్‌కు వివరించారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ గత సమస్యలు పునరావృతం కారాదన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, సిబ్బంది అందరూ బాధ్యతగా ఉండాలని చెప్పారు. రైతులకు, అధికారులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ జరుగుతుందని తెలిపారు. రైతులకు ముందుగానే ఒక ప్రణాళికను తెలియజేయాలని వ్యవసాయ శాఖ జెడి ని ఆదేశించారు. సివిల్ సప్లయ్స్ డియం వేణుగోపాల్ మాట్లాడుతూ రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. ధాన్యం సేకరణకు ఇచ్చే సిబ్బందికి శిక్షణ ఇస్తామని చెప్పారు. 630 సచివాలయాలు ఉండగా, 530 రైతు సేవా కేంద్రాలు ద్వారా ధాన్యం సేకరణ జరుగనున్నట్లు వివరించారు. గతంలో ఎదుర్కొన్న సమస్యలను అధిగమించాలన్నారు. సిబ్బంది అందరూ బాగా పని చేసే విధంగా శిక్షణ బాగా ఇస్తామన్నారు. రైతుల వద్ద తీసుకోనున్న ధాన్యంలో ఉన్న తేమ శాతం తెలుసుకొనే విధంగా అక్కడే మిషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైస్ మిల్లు, రైతు సేవా కేంద్రాలు వద్ద ఉన్న తేమ తెలియజేసే మిషన్లు ఒక కంపెనీవై ఉంచాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి ధాన్యం సేకరణ చేయాలని చెప్పారు. రైతుల అభిప్రాయాలు తెలుసుకోవాలి. 5135 జిపియస్ కలిగిన వాహనాలు ఉంటాయన్నారు. జిపియస్ ఉన్న వాహనాలను మాత్రమే ధాన్యం తరలింపుకు తీసుకుంటామని చెప్పారు. కస్టోడియన్ ఆఫీసర్ ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, వ్యవసాయ శాఖ జెడి త్రినాధ స్వామి,వి ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, డిప్యూటీ కలెక్టర్లు జి. జయదేవి, పద్మావతి, తహసీల్దార్లు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వర ప్రసాద్, రైస్ మిల్లర్స్ అసోషియేషన్ సివిల్ సప్లయ్ అధికారులు, సిఎస్ డిటీలు, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి

విశాలాంధ్ర - మందస : మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని పలువురు అధికారులు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో కన్వెర్జెన్సీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ స్థానిక పోలీస్ అధికారి, వెలుగు సీసీ, విద్యా శాఖ నుండి ఒక ఉపాధ్యాయుడు, మహిళా కార్యదర్శి, ఏ.ఎన్.ఎం, ఆశా వర్కర్ మరియు అంగన్వాడీ కార్యకర్తలు ప్రతి పంచాయతీ స్థాయిలో బృందంగా ఏర్పడి, మాదకద్రవ్యాల నిర్మూలన, చైల్డ్ ప్రొటెక్షన్, వి.హెచ్.ఎస్.ఎన్.డి వంటి అంశాలపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ అరుణ, ఎంపీడీవో వై.వెంకటరమణ, మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణరావు, మందస ఎస్.ఐ కృష్ణ ప్రసాద్, వెలుగు ఏపిఎం పికుర్మారావు, పలువురు వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సుడిదోమ నివారణ చర్యలు పాటించాలి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : సుడిదోమ నివారణకు కాలిబాటలు వేసుకోవాలని టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు జగన్మోహన్‌రావు అన్నారు. ఆయన గురువారం మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావుతో కలిసి దుప్పిలపాడు గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చీడపీడల నివారణ చర్యలు గూర్చి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు రసాయన ఎరువులపైనే కాకుండా జీవన ఎరువులు వినియోగించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో సత్తాచాటాలి

ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర - కవిటి : జాతీయ స్థాయిలో సత్తా చాటి మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు గురువారం తన క్యాంపు కార్యాలయం రామయ్యపుట్టుగలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ 3000 మీటర్ల స్టైపిల్‌చేజ్లో పతకం సాధించిన ఎస్విజె విద్యార్థి కె.శిరీషను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల్లో సత్తా వున్నా సదుపాయాలు లేకపోవడంతో జాతీయ స్థాయికి వెళ్లలేకపోతున్నారని, వాటిని అధిగమించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్విజె మేనేజ్మెంటు బి.వి.వి. ప్రసాదరావు, ప్రిన్సిపాల్ ఎం.భాస్కర రావు,బి. జగ్గారావు, పీఈటీ ముకుంద తదితరులు పాల్గొన్నారు.

జడివానలో 'గిరి'జన పోరాటం

- పచ్చని పంట పొలాల మధ్య థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం అన్యాయం..!
- ప్రభుత్వం ఈ ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలి
- మాజీ రాష్ట్ర మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు వద్దే శోభనాద్రీశ్వరరావు డిమాండ్

విశాలాంధ్ర - సరుబుజ్జిలి/బూర్జ : బూర్జ మండలం మసానపుట్టి ఆదివాసి పల్లెలో థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో పోరాట కమిటీ కన్వీనర్ వాబ యోగి అధ్యక్షతన గురువారం జోరు వానలో థర్మల్ పవర్ ప్లాంట్ వద్దే వద్దని నినదిస్తూ పెద్ద ఎత్తున ఆదివాసులు, దళితులు, రైతులు, సమావేశమయ్యారు. థర్మల్ విద్యుత్ ప్లాంట్ వ్యతిరేక సభకు ముఖ్య అతిథిగా హాజరైన వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ పచ్చని ప్రకృతిని ఆహ్లాదకరమైన వాతావరణన్ని ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడావలసిన పాలకులు ఆదివాసీలకు జీవించే హక్కు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. పచ్చని పంట పొలాలలో థర్మల్ పవర్ ప్లాంట్ ఎలా నిర్మిస్తారని, 32 వేల మెగావాట్స్ సామర్థ్యంతో ఇక్కడ పవర్ ప్లాంట్ నిర్మిస్తే ఆదివాసీలతో పాటు ఈ ప్రాంతపు రైతాంగం, పచ్చని ఈ ప్రాంతం స్మశానంగా మారుతుందని అన్నారు. ఇక్కడ కొండలు, చెట్లు వ్యవసాయ భూములన్నీ ధ్వంసమవుతాయన్నారు. పర్యావరణం తీవ్రంగా నాశనం అవుతుందనీ, ఈప్రాంతం విధ్వంసానికి గురవుతుందనీ ఇక్కడ బలవంతపు భూసేకరణకు ప్రయత్నిస్తే చట్టబద్ధంగా పోరాటం ద్వారా అడ్డుకుంటామని, న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని, ఆదివాసీలకు అండగా అనేక మంది మేధావులు పర్యావరణ వేత్తలు, ఆలోచించే బుద్ధి జీవులు ఉన్నారనీ వారందరినీ కలుపుకొని ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్దామని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి ఇక్కడ పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం లేదని, ఈ ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకుంటున్నామని ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని శోభనాద్రీశ్వరరావు కోరారు. మాజీ కేంద్ర ప్రభుత్వ సలహాదారు ఆంధ్ర రైతు ఉద్యమాల వేదిక కన్వీనర్ మహదేవ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా థర్మల్ పవర్ ప్లాంట్ మీద పెద్ద ఎత్తున చర్చ జరుగుతుందని, పర్యావరణానికి ప్రమాదకరమైన పవర్ ప్లాంట్ల నిర్మాణం ఆపకుండా...! విద్యుత్ ఉత్పత్తికి అనేక మార్గలైన సౌర విద్యుత్, పవన విద్యుత్ వంటి వాటిపై ఎందుకు దృష్టి సరించడం లేదని ఆయన ప్రశ్నించారు. పవర్ ప్లాంట్ పేరుతో వేలాది ఎకరాలను భూములను సేకరించి బడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడమే వీరి ఉద్దేశ్యమని, ఇక్కడ 32,000 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పవర్ ప్లాంట్ నిర్మాణం చేస్తే దానికి కావలసిన నీటి సామర్థ్యాన్ని ఎలా తీసుకొస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే వంశధార, నాగావళి నదుల జలాలు వంట భూములకు సరిపోవటం లేదనీ, చివారు భూముల రైతులు నీరు అందక గోల చేస్తున్నా పాలకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. వంశధార నీటిని ఇచ్చాపురం వరకు పొడిగించాలని రైతాంగం అడుగుతుంటే పాలకులు రైతాంగానికి ఉపయోగపడే పనులను చేయకుండా పవర్ ప్లాంట్ లు కడతారా అని మండిపడ్డారు. విద్యుత్ ఉత్పత్తి ద్వారే అభివృద్ధి సాధ్యం అనుకుంటే, పవన విద్యుత్, సోలార్ విద్యుత్ కేంద్రాలు నిర్మిస్తే స్వాగతిస్తామని అన్నారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ లో ఆదివాసి గ్రామాలను చేర్చాలనే ప్రతిపాదనలో ఈ గ్రామాలన్నీ ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ ప్రతిపాదన ఎందుకు అమలు చేయట్లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ విషయంపై జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ లో ఫిర్యాదు చేసామని తెలిపారు. మేధావుల సహకారం తీసుకొని ఈప్రాంతంలో థర్మల్ పవర్ ప్లాంట్ ను అడ్డుకొని తీరుతామని ఆయన హెచ్చరించారు. ఆరకులో ఆదివాసీలు హైడ్రో పవర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తే గిరిజన శాఖ మంత్రి ఈ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టును విరమించుకుంటున్నామని బహిరంగ ప్రకటన చేశారనీ, ఈ నియోజకవర్గంలో ఉన్నటువంటి శాసనసభ్యులు మొండి వైఖరి వీడనాడాలనీ, దూకుడుగా ముందుకొస్తే రాజకీయంగా ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. సిపిఐ కార్యదర్శి చాపర వెంకటరమణ మాట్లాడుతూ దేశంలో చట్టసభలో థర్మల్ పవర్ ప్లాంట్ లు నిర్మించారాదని విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నప్పటికి స్థానిక ఎమ్మెల్యే ఎందుకింత ఉత్సాహం చూపిస్తున్నారని ప్రశ్నించారు. మీ నిర్ణయాలు వెనక్కి తీసుకోకుంటే మరో కాకారాపల్లి ఉద్యమం చూస్తారని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి దుప్పల గోవిందరావు మాట్లాడుతూ, ఆదివాసుల ఉనికిని, దెబ్బకోట్టే ఇలాంటి కార్యక్రమాలు చేస్తే ఊరుకోనేదిలేదని ఎటువంటి ఉద్యమాలకైనా వెనుకాడేదే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ.ఎం.ఎల్. న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్, లిబరేషన్ రాష్ట్ర నాయకులు హరనాథ్, రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి డి.వర్మ, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంకల మాధవరావు, పోరాట కమిటీ అధ్యక్షుడు సురేష్ దొర, కార్యదర్శి సవర సింహాచలం, కోశాధికారి అత్తులూరు రవికాంత్, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, కుసుమ, ప్రజా సంఘాల నాయకులు కె.మోహనరావు, పెద్దసంఖ్యలో ఆదివాసిలు, దళితులు, రైతులు పాల్గొన్నారు.

వరదలు వల్ల నష్టపోయిన పంటలకు ప్రభుత్వమే పరిహారం అందిస్తుంది

- నదికి కరకట్టలు నిర్మిస్తాం
- ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

విశాలాంధ్ర - కొత్తూరు : ఇటీవల వంశధార నది వరదలు కు పంట పొలాలు, నష్ట పోయిన రైతులకు పరిహారాన్ని ప్రభుత్వం చెల్లిస్తుంది నదికి వరద కట్ల నిర్మిస్తాం అని ఏ మ్మెల్యే మామిడి గోవిందా రావు అన్నారు. నదీ పరివాహక, గ్రామాలు పొన్నూటూరు బంకి మాకువారం. కుద్దిగాం. వీరన్నారాయణ పురం. మాతల నివగాం సోమరాజు పురం. వాసప. కుంటి భద్ర. సిరుసువాడ. అంగురు. ఆకుల తంపారా తదితర వరదలు తాకిడి ప్రాంతాల్లో ఏ

మ్మెల్యే మామిడి పర్యటించారు నష్టాలను ప్రత్యక్షంగా పరిశీలించిన అయన మీడియా తో మాట్లాడారు. గత వైవీపీ ప్రభుత్వం వంశధార నది కి కరకట్లు నిర్మించడాన్ని విస్మరించింది కూటమి ప్రభుత్వం ఇప్పటి కె కరకట్ల నిర్మాణం కు నిధులు కేటాయించింది అని ఏమ్మెల్యే మామిడి అన్నారు ఏం.ఎల్.ఏ మామిడి వెంట తహసీల్దార్ బాలకృష్ణ

ఎంపీడీఓ నిరజ వైస్ ఎంపీపీ లోతు గెడ్డ తులసి వర ప్రసాద్ రావు. పి.ఏసి.ఎస్ చైర్మన్ మాతల గాంధీ. టీడీపీ మండల కమిటీ అధ్యక్షులు ఆగత ముడి మాదవురావు సర్పంచ్ నాగల్ల అప్పన్న టీడీపీ నాయుకులు ఆగత ముడి అరుణ్ కుమార్ ఎద్దు సంతోష కుమార్.ని ల కాంటపురం టీడీపీ నాయుకులు రామకృష్ణ. వీరబాద్ర స్వామి పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి వనరులు సేకరించుకోవాలి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : పంచాయతీల అభివృద్ధికి వనరులు సేకరించుకోవాలని మండల పరిషత్ పరిపాలన అధికారి కె. నారాయణ రావు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో పంచాయతీ కార్య దర్శులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీకు సొంత ఆదాయం సేకరించుకోవటానికి వలు వకాల్కైన వనరులు ఉన్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా సర్పంచ్‌లు శిక్షణలో పాల్గొని వనరులు పై కార్యదర్శులకు సహకరిస్తు సమీకరించు కుంటే పంచాయతీలు అభివృద్ధి జరుగుతాయన్నారు. ఈ శిక్షణలో ఇన్‌చార్జ్ డిప్యూటీ ఎంపీడీవో పల్లి వెంకటేష్, రిసోర్సు పర్సన్ బి.బాలక్రిష్ణ, సీనియర్ కార్యదర్శి బి.నరేష్ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు నగరంపల్లి హైస్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : జిల్లా కేంద్రం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి బి.కుమాంస్వామి లాంగ్ జంప్‌లో, బి.కిరణ్ జావీలిన్‌త్రోలో ఇంకా తొమ్మిదో తరగతి విద్యార్థిని బి.హారిక, ఎనిమిదో తరగతి విద్యార్థి ఎన్. రాజ్ కమల్ అండర్ -14 కబడ్డీ పోటీలలో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరికి శిక్షకులుగా వ్యాయామ ఉపాధ్యాయులు పి. గజేంద్ర రావు, జె. నారాయణ రావు వ్యవహారించారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు తలగాన హేమరావు, పీఎంసీ చైర్మన్ బి.లక్ష్మిపతి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

నివగాం పంచాయతీ నిధులు దుర్వినియోగంపై విచారణ

విశాలాంధ్ర - కొత్తూరు : మండలం నివగాం గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగ ఫిర్యాదుపై టెక్కలి డి.ఎల్.పివో ఐ.వి.రమణ గురువారం విచారణ చేపట్టారు. సచివాలయంలో ఉన్న కొన్ని రికార్డ్స్ మరియు ఏం. బుక్‌లను సీజ్ చేసినట్టు సమాచారం విచారణ సక్రమంగా చేపట్టలేదు అని ఫిర్యాదు దారుడైన కమలహాసన్ ఆరోపించారు. సంతకం పెట్టమని తన పై ఒత్తిడి చేస్తూ ఎంక్వైరీ అర్థ వంతంగా నిలిపివేశారు అని అన్నారు. దాదాపుగా 30 లక్షల పైబడి అవినీతి ఎక్కడ జరిగిందని ఆర్టిఐ యాక్ట్ కాగితాలు మరియు బ్యాంక్ స్టేట్మెంట్లతో పూర్తిస్థాయి ఆధారాలతో జిల్లా పిజి.ఆర్‌సిలో నివగాం పంచాయతీ నిధులు దుర్వినియోగంపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విచారణ సక్రమంగా చేపట్టాలి అని ఫిర్యాదు దారు కోరుతున్నారు.

వరద ముంపు నష్టాలను పరిశీలించిన జెనసేన నాయుకులు

విశాలాంధ్ర - కొత్తూరు : వంశధార నది వరదలు వల్ల మండలం లో వివిధ గ్రామాల్లో గురువారం జనసేన నాయుకులు పర్యటించారు వరి అరటి. పంటలకు బాగా నష్టం జరిగింది అని మండల జనసేన అధ్యక్షులు జయరాజ్. ఏ.ఏం.సి చైర్మన్ రామకృష్ణలు అన్నారు. పంటలు దెబ్బ తిన్న రైతులును ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన నాయుకులు కోరారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు పోలవరం విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోల వరం విద్యార్థులు స్కూల్ గేమ్స్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికల్లో పలు ఆటల పోటీలకు విద్యార్థులు ఎంపికయ్యారని డిప్యూటీ డీఈవో మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి విలియమ్స్ తెలియజేశారు. ఈ మధ్యకాలంలో నిర్వహించిన యోగ, తైక్వాండో, రగ్బీ, నెట్ బాల్, షూటింగ్ బాల్, రోప్స్ స్కిప్పింగ్, సాఫ్ట్ టెన్నిస్ క్రీడంశాలలో ఎంపికైన విద్యార్థులు యోగ నుండి ప్రదీప్, రాధిక, నిఖిల్, తైక్వాండో నుండి జీవనజ్యోతి, గ్రీష్మ, అస్మిత, రగ్బీ నుండి భువనేశ్వర్, జ్ఞానేశ్వరి, నెట్బాల్ నుండి దుర్గాప్రసాద్, ఉదయ్ కిరణ్, షూటింగ్ బాల్ నుండి కిరణ్, వరుణ్ కుమార్, వాసుదేవరావు, రోప్ స్కిప్పింగ్ నీలిమ, సాఫ్ టెన్నిస్ నుండి వాణి క్రీడాకారులు ఎంపికైనరని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఆదిశేషు, జగదీశ్వరరావు తెలియజేశారు. ఎంపికైన క్రీడాకారులను పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

పలుకుబడి ఉపాధ్యాయ బదిలీలు నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర - ఆమదాలవలస : పైరవీలు చేసే వారికి పలుకుబడి ఉన్న ఉపాధ్యాయులు కు బదిలీలు నిలుపుదల చేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరే షన్ శ్రీకాకుళం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పేడాడ కృష్ణారా వు డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడు దల చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధ్యా య బదిలీల చట్టం తేవడానికి ఒక సంవత్సర కాలం కసరత్తు చేసి, 2025 ఏప్రిల్ లో చట్టం చేయడం జరిగింది. ఇక నుంచి ఉపాధ్యాయ బదిలీలన్నీ పారదర్శకంగానూ, చట్టబద్ధంగాను, అవినీతి, అక్రమాలు లేని విధంగా చేస్తామని విద్యాశాఖ మం త్రి నారా లోకేష్ ప్రకటించడం జరిగింది. ఆ మేరకు 2025 మే నెలలో బదిలీలు, రేషనైజేషన్, పదోన్నతులు చేపట్టడం జరిగింది. ఆ బదిలీలలో ఆన్లైన్ కౌన్సిలింగ్ పై పెద్ద ఎత్తున ఉపా ధ్యాయులు నిరసన వ్యక్తం చేసిన తర్వాత చిట్టచివరకి ఎస్జీ టీలకు మాత్రమే మాన్యువల్ కౌన్సిలింగ్ జరిగే విధంగా ప్రభు త్వం దిగి వచ్చింది. ఈ బదిలీలు రేషనలైజేషన్ లో ఉపాధ్యా య పోస్టుల కుదింపు, తదితర అంశాలు విద్యాశాఖ ప్రతిష్టను దిగజార్చాయి. ఇక ఆ తరువాత జరిగిన అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా బదిలీలలో పలుకుబడి గలవారికి మరియు పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు చేసిన వారికి బదిలీలు జరిగాయి అన్న విమర్శ వచ్చింది. ఇది చాలక ఇప్పుడు ఏకంగా పదవీ విర మణ ఖాళీలలోనికి రాజకీయ పలుకుబడి గలవారికి పలు కుబడి బదిలీలను రాష్ట్ర విద్యాశాఖ చేపట్టడం జరిగింది. మరి బదిలీల చట్టం చేసిన ఉపయోగం ఏమిటనే ప్రశ్న వస్తుంది . ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న గతంలో జరిగిన పలుకుబడి బదిలీలకు, బదిలీల చట్టం చేసిన తరువాత జరుగుతున్న పలుకుబడి బదిలీలకు తేడా లేకుండా పోయిం ది. కావున విద్యాశాఖ మంత్రి పలుకుబడి బదిలీలను వెంట నే నిలుపుదల చేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ శ్రీకాకుళం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పేడాడ కృష్ణారావు డిమాండ్ చేస్తున్నారు.

సొంత ఆదాయ వనరులతో గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర - మందస : పంచాయతీలలో సొంత ఆదాయ వనరులతో గ్రామాల అభివృద్ధి చేసుకోవడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలని మందస ఎంపీడీఓ వై. వెంకటరమణ కోరారు. గురువారం మందస మండల పరిషత్ సమావేశ మందిరంలో సొంత ఆదాయ వనరులు సమీకరణ, అభివృద్ధి ప్రణాళిక పై సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో రెండు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పన్నులు, రుసుములు, అద్దెలు మరియు ఇతర వినియోగదారు ఛార్జీల ద్వారా పంచాయతీలు స్వయంగా సంపాదించే ఆదాయాన్ని సూచిస్తుందని, దీనితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లపై ఆధారపడకుండా స్వయం సమృద్ధిగా అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టవచ్చని అన్నారు. పంచాయతీలు తమంతట తాముగా సేకరించే ఆదాయ మార్గాలు ఆస్తి పన్నులు, వృత్తి పన్నులు, లైసెన్సింగ్ రుసుములు వంటి స్థానిక పన్నులు, ఆస్తుల లీజు ద్వారా వచ్చే ఆదాయం వంటి సొంత ఆదాయ వనరుల ద్వారా పంచాయతీల ఆర్థిక స్వయం సమృద్ధిని పెంచి, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులపై ఆధారపడటాన్ని తగ్గిస్తాయన్నారు. ఈ శిక్షణకు ట్రైనర్‌గా కె.కూర్మారావు, ఇంచార్జి పంచాయతీ అధికారిగా జయప్రకాశ్ వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఐతమ్ విద్యార్థులకు గ్లోలోజిక్స్ సంస్థలో ఉద్యోగాలు

విశాలాంధ - టెక్కలి : మండలంలోని స్థానిక ఐతమ్ కళాశాలలో ప్రముఖ ఐటీ సంస్థ గ్లోలోజిక్స్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగుళూర్ వారు నిర్వహించిన ఎంపికలలో మేనేజ్మెంట్ స్టడీస్ విభాగానికి చెందిన పదిమంది విద్యార్థులు తమ ప్రతిభతో విశేష విజయాన్ని సాధించినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రతిభను నిరూపించుకొని ఎంపికైన విద్యార్థులకు సంస్థ ప్రథమ వార్షిక వేతనం 5.2 లక్షల ప్యాకేజీను ఆఫర్ చేసిందని తెలిపారు. ఎంబీఏ బీబీఏ గ్రూపులకు చెందిన విద్యార్థులకు ప్రముఖ సంస్థలలో ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తో పాటు ప్రిన్సిపల్ డాక్టర్ ఎఎస్. శ్రీనివాసరావు, డీన్ ప్లేస్మెంట్ డాక్టర్ ఎం. సంతోష్ కుమార్, మేనేజ్మెంట్ స్టడీస్ విభాగదిపతి డాక్టర్ ఎన్.ఎల్ శ్రీకాంత్ లు ఎంపికైన విద్యార్థుల కృషి పట్టుదలతో సాధించిన ఈ విజయాన్ని ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు.

భద్రత లోపాల కారణంగా గ్రానైట్ కార్మికుల ప్రాణాలు గాల్లోకి

- కార్మికుల చట్టాలు భద్రతలు అమలు చేయకపోతే పోరాటాలు తప్పవు
- సిఐటియూ జిల్లా జనరల్ సెక్రెటరీ తేజేశ్వరరావు

విశాలాంధ్ర - టెక్కలి : గ్రానైట్ క్వారీలలో కార్మికుల భద్రత లోపాలు కారణంగా ఇంకా ఎన్ని ప్రాణాలు గాల్లో కలిసిపోతాయో అని సిఐటియూ జిల్లా జనరల్ సెక్రెటరీ పి. తేజేశ్వరరావు మండిపడ్డారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి ఆవరణంలో గురువారం కార్మికులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రానైట్ క్వారీలలో పనిచేస్తున్న కార్మికుల చట్టాలు, భద్రతను కొన్ని యాజమాన్యాలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నాయని వాపోయారు. భద్రత లోపాల కారణంగా కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. పిడుగుపాటు ఘటనలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఇంతవరకు న్యాయం చేయకుండా ఆసుపత్రిలోనే ఉంచడం సరికాదని మండిపడ్డారు. ఇంతవరకు గ్రానైట్ క్వారీ రాజయోగ యాజమాన్యం స్పందించకపోవడం మరియు మరణించిన కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించకుండా ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వంతో సద్దుమణిగే నిర్ణయాలు చేపట్టడం సరికాదని వాపోయారు. ఇంతకుముందు ఇదే మెలియాపుట్టి మండలంలో దేనుబందుపురం గ్రానైట్ క్వారీలో కూడా పేలుడు పదార్థాలు వలన ముగ్గురు కార్మికులు మృతి చెందారని, ఆ సమయములో జిల్లా కలెక్టర్ నియమించిన భద్రత బృందం ఎక్కడ తనిఖీలు చేస్తుందని ప్రశ్నించారు. మృతిచెందిన సంఘటనలు జరిగితే తప్ప ప్రభుత్వ అధికారులు కార్మికుల చట్టాలు పై, భద్రతలపై పట్టించుకోవడంలేదని, ఘటన జరిగిన రెండు మూడు రోజులలో సద్దుమణిగించి, కార్మిక భద్రత నియమాలను గాలిలోకి వదిలేస్తున్నారన్నారు. వలస కార్మికులు అంటే మనుషులు కాదా.. వారిని అంత చిన్న చూపు చూస్తారా అని ప్రశ్నించారు. మరణించిన కుటుంబాలకు న్యాయం చేయడంలో ప్రభుత్వం పక్కదారి పట్టిస్తూ గ్రానైట్ యాజమాన్యంతో కుమ్మక్కై. ప్రభుత్వ అధికారులు చేత ఆదుకుంటామని మాయ మాటలు చెప్పడం సరికాదని వాపోయారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు వెంటనే 50 లక్షల నష్టపరిహారం చెల్లించి న్యాయం జరిగేలా చూడాలని, ఇకనుండి అయినా ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారులు గ్రానైట్ క్వారీల పై దృష్టి పెట్టి కార్మిక చట్టాలు, భద్రత నియమాలు పై ఒక బృందాన్ని ఏర్పాటు చేసి తరచూ తనిఖీలు చేపట్టాలని, లేనిచో సిఐటియూ రాష్ట్రవ్యాప్తంగా గ్రానైట్ క్వారీలు కార్మికుల మద్దతుగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో సిఐటియు నాయకులు నంబూరు షణ్ముఖరావు మరియు గ్రానైట్ క్వారీల కార్మికులు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కవిటి : ఉపాధి పథకాన్ని ప్రతీ వేతనదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పూడి.లక్ష్మణరావు అన్నారు. ఈ మేరకు గురువారం కవిటి పంచాయితీ కార్యాలయం వద్ద ఉపాధిహామీ గ్రామ సభను నిర్వహించారు. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో గుర్తించిన పనులు కొన్ని సంపూర్తిగా ఉన్నాయని వాటిని కూడా పూర్తి చేయాలని తెలిపారు.అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన పనులను

గుర్తించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో యెజ్జల వర ప్రసాద్, ఈవో ఎం.రవి, ఏపీవో టి.మోహన రావు, మాజీ జడ్పీటీసీ బెందాళం. రమేష్, ఎంపీటీసీలు 1, 2, 3 పూడి నీలచలం, దుద్ది హేమలత ధర్మరావు, మానేక శంకర్, మాజీ సర్పంచ్ ఆరంగి మధుబాబు, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు, వేతనదారులు పాల్గొన్నారు.

జీఎస్టీ 2.0 వైద్య ఆరోగ్య రంగ సంస్కరణలపై అవగాహన

విశాలాంధ్ర - పోలాకి : మండలంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జీఎస్టీ 2025 వైద్య ఆరోగ్య రంగంలో ప్రజలకు లాభాలు అనే అంశంపై గురువారం పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో ముఖ్య అతిథి డా.నల్లి రవికుమార్ మాట్లాడుతూ జీఎస్టీ 2025 లో కేంద్ర ప్రభుత్వం చేసిన పన్ను సవం ణలు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు దారి తీశాయిఅని అన్నారు. జీవన రక్షక ఔష ధాలపై, వైద్య పరికరాలపై, హెల్త్ ఇన్సూరెన్స్‌పై జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు ఆరోగ్య సేవలు తక్కువ ఖర్చుతో అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. జీఎస్టీ 2025 పోస్టర్ని ప్రజలకు పరిచయం చేస్తూ నిత్యవసర వస్తువులు వాటితో

పాటు వైద్య రంగంలో వచ్చిన నూతన సంస్కరణలు గురించి తెలిపారు. యువత ఈ సంస్కరణలతో వచ్చే అవకాశాలను అర్థం చేసుకోవాలనీ ఆరోగ్య సాంకేతికత, టెలిమెడిసిన్, డిజిటల్ హెల్త్ రంగాల్లో కొత్త ఉద్యోగాలు, స్టార్టప్స్ సృష్టించడానికి ఇది సరైన సమయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి. రవికుమార్ మాట్లాడుతూ ఈ జీఎస్టీ 2025 నిత్యావసర వస్తువులు మందులు వినియోగంలో వినూత్నమైన మార్పు ను ప్రజల్లోకి అవగాహన కలిగించాలని అన్నారు. సదస్సు ముగింపు సందర్భంగా గ్రామస్తులు, విద్యార్థులు ఆరోగ్య అవగాహనపై ప్రశ్నలు అడిగి, ఈ సమావేశము లో భాగంగా హెల్త్ ఇన్సూరెన్స్ జీవిత బీమా వంటి అంశాలలో జరిగిన మార్పులు గురించి వివరించడానికి ఎల్ఐసి ఏజెంట్లు ప్రభుత్వ ఉద్యోగులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏఒ సూర్యప్రకాశరావు సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పిఎమ్ఒఒ సాంబశివరావు పర్యవేక్షకులు శేఖర్ బాబు మోహిని ఎఎన్ఎంలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఔషధాలపై జీఎస్టీ తగ్గటం ప్రజలకు ఉపయోగకరం

విశాలాంధ్ర - టెక్కలి : ఔషధాలపై జీఎస్టి తగ్గటం వల్ల ప్రజలకు ఉపయోగ కలుగుతుందని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరి0టెండెంట్ వైద్యులు బి సూర్యారావు అన్నారు. మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో గురువారం సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ పై రోగులకు అవగాహన కల్పించారు. వైద్య సిబ్బందితో ర్యాలీని నిర్వహించి, సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతకుముందు ఔషధాల ధరలు ఎక్కువగా ఉండేవని, ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వలన ప్రతి ఔషధంపై ధరలు తగ్గాయని అన్నారు. ఏ మందులపై ఎంత మేర జీఎస్టీ తగ్గిందో వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తు జోలికి వెల్లొద్దు

విశాలాంధ్ర - మందస : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని కాశీబుగ్గ రూరల్ సీఐ ఎం తిరుపతిరావు అన్నారు. గురువారం మండలం సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ అత్యవసరమని బాగా చదువుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఎటువంటి మొహమాటాలకు పోకుండా ఆకతాయిలకు అవకాశమివ్వకుండా ఏదైనా ఇబ్బంది ఏర్పడినప్పుడు తక్షణమే పోలీస్ వారిని సంప్రదించి వెంటనే 112 కు కాల్ చేయమని సలహా ఇచ్చారు. విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా ఉండాలని, మత్తు పదార్థాల జోలికి పోకూడదని అవి మీ భవిష్యత్తును నాశనం చేస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్.ఐ.ఎస్.వేంకటేశ్వర్లు, కానిస్టేబుల్ ఢిల్లీ రావు, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నగిరి. కరుణాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వనరులను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - కవిటి : గ్రామ పంచాయతీలోని సహజ వనరులను వినియోగించు కోని గ్రామాలను అభి వృద్ధి పథంలో నడపాలని ఎంపీడీవో ఎల్.త్రినాధ్ అన్నారు. ఈ మేరకు గురువారం మండల పరిషత్ కార్యాల యంలో పంచాయతీల అభివృద్ధిపై సర్పం చులకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో శ్రీనివాస రెడ్డి పంచాయతీల నిధులు వినియోగం, నిధుల సృష్టి ఇతరు వనరులపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్లు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులు నటుడు సోహేల్ ఆట పాట

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట పట్టణంలోని మహర్షి విద్యానికేతన్ పాఠ శాలలో బుల్లితెర నటుడు సోహేల్ గురువారం విద్యార్థులతో కలిసి సందడి చేశారు. విద్యార్థులతో కలిసి సోహేల్ పలు విషయాలను ముచ్చటించారు. ప్రస్తుతం చిన్నారులు భావి భారత పౌరులని గుర్తు చేశారు. ఈ దేశాన్ని మరింత ముందుకు నడిపించే మానవ వనరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. చిన్నప్పటి నుంచి పాఠశాలలో క్రమశిక్షణతో ఎదగాలని, చక్కనైనా విద్యాబుద్ధులతో చదువుల్లో ఉత్తములుగా రాణించాలని కోరారు. క్రమశిక్షణ, పట్టుదల, ఏకాగ్రత, బంగారు భవిష్యత్తును నిర్ణయిస్తాయని అన్నారు. అలాగే పిల్లలతో ఆట పాటలతో సరదాగా సందడి చేశారు. వీరితో పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్, వండా, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కొండంత భరోసా సీఎంఆర్ఎఫ్

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. బూర్జ మండలం కాలవర్తి గ్రామా నికి చెందిన సుంకర మన్మధరావు కుటుంబానికి మూడు లక్షల 50 వేల రూపాయలు చెక్కును ఎమ్మెల్యే రవికుమార్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు గురువారం అంద జేశారు. ఆపద లో ఉన్న ప్రజలను ఆదుకోవడం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగు తుందని అన్నా రు. ఇటువంటి సహాయం ద్వారా ఆ కుటుంబానికి అండగా ఉంటూ భరోసా ఇస్తుం దన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ ప్రయో జనాలను చేర్యాల కృషి చేస్తామని తెలిపారు.

మాకు బోధనే ముఖ్యం

విశాలాంధ్ర - కవిటి : పాఠశాలల్లో విద్యార్థులకు బోధన తప్ప ఇతర పనులతో సంబంధం లేదని ఉపాధ్యాయులు అన్నారు. ఈ మేరకు గురువారం కవిటి మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఫ్యాప్టో రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఉపాధ్యాయులు ఆందోళనకు దిగారు.ఎంఈవో ధనుంజయ మజ్జికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపటి నుంచి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బోధన తప్ప ఇతర యాప్లతో మాకు సంబంధం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు బీరువా బహుకరణ

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం ఎర్రముక్కాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే పాఠశాల పూర్వ విద్యార్థి, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి వడ్డి సోమేశ్వరరావు గురువారం బీరువాను బహుకరించారు. పాఠశాల గ్రంథాలయంలో పుస్తకాలను భద్రపరిచేందుకు ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. అంతే గాకుండా సోమేశ్వరరావు గత నెలలో పాఠశాల ఆవరణలో పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెల్సిందే. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న సోమేశ్వరరావును పాఠశాల యాజమాన్యం అభినందించారు.

రెవెన్యూ సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : అర్జీల పై ఫిర్యాదు దారులు సంతృప్తి చెందాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పౌర సర ఫరాలు, పిజిఆర్ఎస్, రెవెన్యూ సమస్యలు, మ్యుటేషన్లు, తదితర వాటిపై ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారుల సమావేశంలో ఆయనతో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం చేసే పని ప్రజలకు సంతృప్తి కరంగా ఉండాలన్నారు. మండలాల వారీగా మ్యుటేషన్లు గూర్చి ఆయన అడిగి తెలుసు కున్నారు. మ్యుటేషన్లుకు సంబంధించి నోటీసులు ఏ విధంగా జారీ చేస్తోరో వివరించారు. రెవెన్యూ సిబ్బందిపై పని వత్తిడి ఉన్నప్పటికీ అత్యవసరమైన పనులకు తప్పని పరిస్థితుల్లో హాజరు కావాలన్నారు. తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణం, మరమ్మతులు చేయాల్సిన కార్యాలయాలు ఉంటే తక్షణమే ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. రెవెన్యూ క్రీడలు జిల్లా స్థాయిలో జిల్లాలో నిర్వహించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో సిఎస్ డిటిలు కీలకంగా వ్యవహరించాలన్నారు. మండల సర్వేయర్లు మ్యుటేషన్లు, ఆర్ఓఆర్లను ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. రెవెన్యూ సమస్యలపై మాట్లాడారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పృథ్వి రాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్లు జి. జయదేవి, పద్మావతి, ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, కలెక్టరేట్ పరిపాలనాధికారి జి.ఎ.సూర్యనారాయణ, కలెక్టరేట్ ఆయా విభాగాల పర్యవేక్షులు, శ్రీకాకుళం డివిజన్ కు సంబంధించి మండల తహసీల్దార్లు, ఆర్ ఎస్ డిటిలు, సిఎస్ డిటీలు, మండల సర్వేయర్లు, హెచ్. డిటిలు, ఆర్ఐ, విఆర్ఓ పాల్గొన్నారు.

ఎఫ్.ఏ 2 పరీక్షలకే విద్యార్థులను సిద్ధం చేయాలి

విశాలాంధ్ర - హిరమండలం : మండలంలో గల, వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశా లల్లో చదువుతున్న, విద్యార్థులకు, ఈ నెల 13 నుండి ప్రభుత్వం నిర్వహించనున్న, ఎఫ్.ఎ.2 పరీక్షల కై, ఆయా పాఠశాల విద్యార్థులను సిద్ధం చేయా లని, మండల విద్యాశాఖ అధికారి కీల్లారి రాంబాబు ఆదేశించారు. గురువారం ఎంఆర్సి వద్ద సెమిస్టర్ 2 పెండింగ్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం సందర్భంగా, ఆయన మాట్లాడుతూ, ఎఫ్ ఏ 2క్వశ్చన్ పేపర్లు ఎంఆర్సికి చేరుకున్నాయని, ఎంఈఓ తెలిపారు. అలాగే ఈ పరీక్షలకే అకాడమిక్ క్యాలెండర్ ప్రాప్తికి, సిలబస్ను పూర్తి చేసి, రివిజన్ నిర్వహించాలని, ఉపాధ్యాయులను ఆయన ఆదేశించారు. ఈ పరీక్షల టైం టేబుల్ ను, విద్యార్థులకు సర్కులేట్ చేసి, నోటీసు బోర్డులో పెట్టాలని, విద్యార్థుల సిట్టింగ్ ఏర్పాట్లు, చేసుకోవాలని, ఆయన సూచించారు. 1 టూ 5 క్వశ్చన్ పేపర్లను, ఆయా కాంప్లెక్స్ వద్ద ,ఏ రోజు పేపర్ ఆ రోజుకి. ఇవ్వబడుతుందని, ఎంఈఓ తెలిపారు. 6 నుండి 10 తరగతులు వరకు గల క్వశ్చన్ పేపర్లను, ఎంఆర్సి వద్ద ఇవ్వబడుతుందని, ఎంఈఓ పేర్కొన్నారు. అదే విధంగా 6 నుండి 10వ తరగతి గల విద్యార్థులకు, విలువల విద్యకు సంబంధించి, ప్రభుత్వం పంపిణీ చేసిన ప్రత్యేక పుస్తకాలను, ఆయా పాఠశాలకు చేరవేయడం జరుగుతుందని, వీటిని విధిగా విద్యార్థులకు, పంపిణీ చేసి. బోధించాలని, ఎంఈఓ సూచించారు. అనంతరం మండలంలో గల, ఎంపీ. యూపీ స్కూల్ గొట్ట, మరియు ఎంపీపీ ఎస్ పెద్ద కోరాడ పాఠశాలను ఎంఈఓ రాంబాబు తనిఖీలు నిర్వహించారు.

పేదలను ఆదుకోవడమే లైన్స్ క్లబ్ లక్ష్యం

విశాలాంధ్ర - మందస : పేదలను ఆదుకోవడంతో పాటు నిరుపేదలకు సేవ చేయడమే లైన్స్ క్లబ్ లక్ష్యమని హరిపురం కోస్టల్ లైన్స్ క్లబ్ ప్రతినిధులు అన్నారు. గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మందస, మందస మండలం హరిపురం సి హెచ్ సి ఆసుపత్రి లో 150 మంది గర్భిణీలకు ఆహారం పొట్లాలు, మంచి నీళ్ల సీసాలను హరిపురం కోస్టల్ లయన్స్ క్లబ్ సౌజన్యంతో అధ్యక్షులు మార్పు వెంకటేశం, వై ఎస్ ఎన్ మూర్తి చేతులు మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కణితి స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా వైద్య సేవలు పొందాలని పౌష్టిక ఆహారం ఆకు కూరగాయలు పాలు గుడ్లు, తగు మోతాదులో తీసుకోని ఆహారపు అలవాట్లుపై తగు జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. హరిపురం కోస్టల్ లయన్స్ క్లబ్ ప్రతినిధులకు వారు అందించిన సేవలకు అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎం లక్ష్మణరావు, పుల్లా వాసుదేవు, భానుజి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబెర్ జోగారావు, ఆశ వర్కర్ లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీతో మందులు ధరలు తగ్గాయి

విశాలాంధ్ర - కవిటి : ప్రభుత్వం ప్రకటించిన సూపర్ జీఎస్టితో మందుల రేట్లు తగ్గాయని, వీటితో నిరుపేద రోగులకు మేలు జరుగుతుందని ఎంపీడీవో ఎల్.త్రినాథ్, ఏవో శ్రీనివాస రెడ్డిలు అన్నారు. జీఎస్టీపై కవిటిలో ర్యాలీ నిర్వహించారు.

నేషనల్ యూత్ వాలంటీర్లుగా పనిచేయడానికి సువర్ణావకాశం

నెలకు రూ.5 వేలు స్టైఫండ్‌తో సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : సమాజ సేవ చేయాలనే ఆసక్తి గల శ్రీకాకుళం జిల్లా యువతకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. 2025-26 సంవత్సరానికిగాను నేషనల్ యూత్ వాలంటీర్ల (ఎన్ వై వీ) ఎంపిక కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు మై భారత్ (మై భారత్) డిప్యూటీ డైరెక్టర్ కె. వెంకట్ ఉజ్వల్ తెలిపారు. ఒక సంవత్సరం పాటు స్వచ్ఛంద సేవ చేయడానికి 18 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చు నన్నారు. కనీసం 10వ తరగతి విద్యార్హత ఉండాలి. ఇది కేవలం స్వచ్ఛంద సేవ మాత్రమే, ఉద్యోగం కాదని గమనించాలన్నారు. ప్రస్తుతం చదువుతూ ఉన్నవారు లేదా ఉద్యోగం చేస్తున్నవారు దరఖాస్తు చేయడానికి అనర్హులన్నారు. ఎంపికైన వాలంటీర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున స్టైఫండ్ చెల్లించబడుతుందన్నారు. ఎంపికైన వాలంటీర్లు ఒక సంవత్సరం పాటు వివిధ సామాజికాంశాలపై ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టవలసి ఉంటుందని, ముఖ్యంగా యువజన సంఘాల స్థాపన, క్రీడలు, ఆరోగ్యం, అక్షరాస్యత, పారిశుద్ధ్యం, లింగ వివక్ష, డిజిటల్ అక్షరాస్యత వంటి అంశాలపై వీరు పనిచేయాలన్నారు. ఉన్నత విద్యార్హత, కంప్యూటర్ అప్లికేషన్స్, ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ కలిగి ఉండి ఈ-బ్యాంకింగ్, డిజిటల్ వంటి వివిధ మొబైల్ అప్లికేషన్స్‌లో పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. మై భారత్ అనుబంధ యువజన సంఘాల సభ్యులకు, మెంటార్ యూత్ క్లబ్ సభ్యులకు మరియు మహిళా అభ్యర్థులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్ పద్ధతిలో (హెచ్‌టీటీపీఎస్://ఎన్‌వైకెఎస్‌డాట్‌ఎన్ఐసీడాట్‌ఇన్/నేషనల్‌క్రాప్స్/ఎన్‌వైసీడాట్‌హెచ్‌టీఎంఎల్) లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్ దరఖాస్తులను పంపడానికి చివరి తేదీ అక్టోబర్ 15 వ తేదీ అన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా శ్రీకాకుళం జిల్లా వాసులై ఉండాలనే నిబంధన ఉంది. దరఖాస్తుల స్వీకరణ మరియు అభ్యర్థుల ఎంపిక మై భారత్ ముఖ్య కార్యాలయం నియమ నిబంధనలకు లోబడి జరుగుతుందన్నారు. పూర్తి వివరాల కోసం జిల్లా మై భారత్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు లేదా డిప్యూటీ డైరెక్టర్ కె. వెంకట్ ఉజ్వల్ (ఫోన్ నెంబర్లు: 08942-222028, 8142172119)ను సంప్రదించాలని ఆయన కోరారు.

తల్లి జ్ఞాపకార్థం పాఠశాలలో ప్రయోగశాల ఏర్పాటు చేసిన తనయుడు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : తన తల్లి కోరాడ సుశీలమ్మ పేరున సంతబొమ్మాళి మండలం వల్లేవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన యుడు, పాఠశాల పూర్వ విద్యార్థి, కోరాడ రవీంద్ర ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈయన అమెరికాలో స్థిరపడ్డారు. సంతబొమ్మాళి మండలం ఎంఈఓలు జే.చిన్నవాడు, డి.అర్జునుడు ఈ ప్రయోగశాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ పాఠశాల పూర్వ విద్యార్థి కోరాడ రవీంద్ర ఏర్పాటు చేసిన ప్రయోగశాల పాఠశాలకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అన్ని దానాల్లో కంటే విద్య దానం ఎంతో గొప్పదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బలగ కృష్ణారావు, ఉపాధ్యాయులు, విద్య కమిటీ చైర్మన్ ఇప్పిలి అప్పన్న, మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రెడ్డి సూరిబాబు మాస్టారు, గేదెల శివారెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీ వనరులతో గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర - సోంపేట/కంచిలి : గ్రామ పంచాయతీల సొంత వనరులతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కంచిలి ఎంపీడీఓ తిరుమలరావు పేర్కొన్నారు. పంచాయతీలు, వనరులు, గ్రామాల అభివృద్ధి అనే అంశంపై మండలంలోని 31 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో, గురువారం కంచిలిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా గ్రామాల్లో తడి, పొడి చెత్తను సేకరించి తద్వారా కంపోస్టు ఎరువు తయారు చేసి విక్రయించడం ద్వారా పంచాయతీలు కొంత వరకు ఆదాయాన్ని సాధించవచ్చని సూచించారు. అలాగే పంచాయతీ పరిధిలో గల సహజ వనరులను గుర్తించి తద్వారా పంచాయతీ అభివృద్ధికి ప్రయోజనం కలిగే విధంగా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఓటిలు వై.తులసయ్య, వై.విశ్వనాథం, జి.మాధవరావు, జగన్నాథ్ యాదవ్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలు సొంతంగా సంపద సృష్టించుకోవాలి

విశాలాంధ్ర - హిరమండలం : గ్రామ పంచాయతీలు ద్వారా సంపద అంటే గ్రామ పంచాయతీ లు సొంతంగా పన్నులు సుంకాలు రుసుములు వసూలు చేయడం ద్వారా మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు పథకాలు ద్వారా పొందే ఆర్థిక వనరులని ఎంపీడీఓ ఆర్ కాళీ ప్రసాద్‌రావు అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయం లోమండలం లోని 23 మంది సర్పంచ్ లకు పంచాయతీ సెక్రటరీ లకు 9,10 తేదిలలో గురువారం, శుక్రవారం ఈ రెండు రోజులు శిక్షణ కార్యక్రమం ఎంపీడీఓ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కాళీ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ల్లో చెత్త నుంచి సంపద సృష్టించి గ్రామాల్లో ని రైతులు కు వర్మీ కంపోస్ట్ వనరులు అమ్మడం ద్వారా సంపద తయారు చేసుకోవచ్చని కొనియాడారు. గ్రామ పంచాయతీలు అభివృద్ధే ధ్యేయమని మండల సర్పంచ్‌లు సంఘం అధ్యక్షులు సుంకరి కోటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమం ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతి రావు, జడ్పీటీసీ పి బుచ్చి బాబు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు : రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రాము

విశాలాంధ్ర - రణస్థలం : కూటమి ప్రభుత్వం బీసీలో అత్యంత వెనకబడి వర్గానికి చెందిన రజక సామాజిక వర్గానికి ఇటీవల ప్రకటించిన విశ్వవిద్యాలయ విజయనగరం జేఎన్టీయూ గురజాడ ఉపకులపతి గా (విసి) రజక సామాజిక వర్గం నుంచి డాక్టర్ వి వెంకట సుబ్బారావు ను విసీగా నియమించడం పట్ల రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము, విజయనగరం శ్రీకాకుళం జిల్లాలకు చెందిన రజక సంఘం నాయకులు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో డైరెక్టర్ రాము మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి నేటి వరకు రజక సామాజిక వర్గాన్ని ఏ ప్రభుత్వాలు గుర్తించలేదని ఇప్పుడు ఏర్పడిన కూటమి ప్రభుత్వం గుర్తించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు రజక సామాజిక వర్గం నుంచి ప్రత్యేక నమస్కారాలతో కూడిన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అలాగే కూటమి ప్రభుత్వాల తోనే రజకుల సమస్యలు పరిష్కార సాధ్యమవుతాయని తెలిపారు.

జిఎస్టి 2.0 పై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళా శాలలో గురువారం జిఎస్టి 2.0 పై విద్యార్థులు వక్తృత్వ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కే. సింహాచలం నాయుడు మాట్లాడుతూ ఒకే దేశం - ఒకే మార్కెట్ - ఒకే పన్ను విధానం వల్ల ప్రజలకు, విద్యార్థులకు మేలు జరుగుతుందని,సవరించిన జిఎస్టి పై అవగాహన కలిగి ఉంటే సాధారణ వ్యయం తగ్గి, పొదుపు పెంచుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు నూతన జీఎస్టీ పై అవగాహన పెంచుకుంటే వారి తల్లిదండ్రులకు, గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉత్సాహపూరిత వాతావరణంలో వక్తృత పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒ జే.పాపారావు, జి.విష్ణుమూర్తి, పి.హరి, కె.ఉగాది నాయుడు, డి.అనసూయ, బి.శ్రీనుబాబు, కె.కరుణశ్రీ, డి. రమేష్, బి.అంజన, ఎల్.ఆనంద్, జనార్దన్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిగురు అట్టలతో పంటకు మేలు

విశాలాంధ్ర - సోంపేట : ప్రస్తుతం వరి సాగు జరుగుతున్న పంట పొలాల్లో పసుపురంగు జిగురు అట్టలు పంటకు ఎంతో మేలు చేస్తాయని మండల వ్యవసాయాధికారి బొర్ర నర్సింహమూర్తి పేర్కొన్నారు. ఈ మండలం పాలవలస గ్రామంలో వ్యవసాయ సహాయకులు గురువారం నిర్వహించిన పొలంబడి క్షేత్రాన్ని పరిశీలించారు. రసం పీల్చే పురుగులు, సుడిదోమ, ఆకుపచ్చ దోమ ఉనికి కనుగొనేందుకు జిగురు అట్టలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

అధికారుల సొంత సవారీ...! ఆదాయవనరుగా అద్దె వాహనం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ప్రభుత్వ అధికారులు సొంత సవారీగా అదదెఊ వాహనాల పరిస్థితి ఉంది. ప్రైవేటు వాహనాలను అద్దెకు తీసుకుని వాహ న నిర్వహణ ఖర్చులు నెలనెలా చెల్లించాల్సిన అధికారులు సొంత సవారీ చేస్తూ ప్రభుత్వ ధనాన్ని వారి ఆదాయ వనరు గా మార్చుకున్న దుస్థితి నియోజకవర్గంలో స్పష్టంగా కనిపి స్తున్నాయి. అద్దె వాహనం ఉంటే ఎఫ్ టీ ఏ రిజిస్టర్ ఉండాలి. అలాగే కార్ లాగ్ బుక్ లో ఎన్ని కిలోమీటర్లు నిబంధనల మేరకు తిరగాలి ఎన్ని తిరుగుతున్నాము అనే పూర్తి వివ రాలు ఏ రోజుకు ఆ రోజు రికార్డు అయి ఉండాలి. టాక్సీ బోర్డు లేకుండా ఆన్గవర్నమెంట్ డ్యూటీ పేరున వాహనాలు అధి కారులు నడుపుకుంటున్నారు. ప్రభుత్వ సొమ్ముతో సొంత సవారీలు నిర్వహించుకుని ఇష్టా రీతిన ప్రభుత్వ సొమ్మును (ప్రజాధనాన్ని) అధికారులు దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అద్దె వాహనం తీసుకుంటే సొంతంగా డ్రైవర్ నియమించుకోవాలి అలాగే డ్రైవర్ కు ఈ వలసిన జీతభత్యాలు అధికారి చూసుకోవాలి. కార్ లాక్ బుక్ ప్రకారం ఎన్ని కిలోమీటర్లు తిరిగాం, ఎంత ఆయిల్ ఖర్చయింది, ప్రభు త్వం ఎంత రెంట్ అందిస్తుందన్న వివరాలు వారి వద్ద ఉండా లి. 2014లో ప్రభుత్వం అద్దె వాహనాలు ప్రభుత్వ అధికారు లు వినియోగించుకోవచ్చని అందుకు తగిన నియమ నిబంధ నలను రూపొందించి జీవో విడుదల చేసింది. ప్రభుత్వ ఆదే శాలలో ఉన్న లొసుగును గుర్తించి వారి కుటుంబ సభ్యులకు ఒక సొంత వాహనాన్ని తీసుకొని ప్రభుత్వానికి అద్దె కి ఇచ్చిన విధంగా రికార్డులు

నమోదు చేసుకుని ప్రజాధనాన్ని దుర్వి నియోగం చేస్తున్నారు. నిజానికి వాహన సదుపాయం ఉన్న అధికారులు వారి వారి పరిధిలోని పంచాయతీలను వార్డుల ను నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన పరిస్థితి ఉంది. నిరం తరం గ్రామాలను పరిశీలించి అక్కడ ఉన్న సహకార సంఘా లు వారి సహకారంతో సమాజాభివృద్ధికి కార్యాచరణ ప్రణా ళికలు రూపొందించాలి. ఇలా ఏ ఒక్క అధికారి కూడా నియ మ నిబంధనల మేరకు 2000 నుంచి 2500 కిలోమీటర్లు తిరగాల్సి ఉంటుంది. ఒక అధికారి 2500 కిలోమీటర్లు తిరిగితే 34,500 అద్దె అలవెన్సులు వసూలు చేయొచ్చు. అద్దె వాహనానికి ఆన్ గవర్నమెంట్ డ్యూటీ (ప్రభుత్వ విధి నిర్వహణలో) అనే బోర్డు ఉండాలి. కానీ వారి సొంత సవారీకే అధికారులు వినియోగిస్తున్నారు అన్న విమర్శలు ఉన్నాయి. నిజానికి వాహనం ఏదైనా అధికారి డ్రైవింగ్ చేయకూడదు. ఇక్కడ అధికారులు ఎంత వారి సొంత వాహనాల్లోని సవారీ చేసుకుంటూ ఆఫీసులకు హాజరవుతున్నారు. ఆముదాల వలస పరిధిలో మండల అభివృద్ధి అధికారి, తాసిల్దార్, తూనికలు కొలతలు అధికారులు వారి సొంత వాహనాలనే అద్దె వాహనాలుగా రికార్డులు నమోదు చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఇందుకు బిల్లులు ఆమోదించా ల్సిన అన్ని స్థాయిలో చేతులు తడిపితే గాని బిల్లులు కావడం లేదని తెలుస్తుంది. అటువంటి దాఖలాలు ఎక్కడా కనిపించ వు. వారి టూర్ డైరీ మేరకు సంబంధిత కార్యదర్శులు గ్రామ స్థాయి అధికారులు ద్వారా రికార్డులు తెప్పించి సంతకాలు చేస్తుంటారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ డ్రైవర్ల లేకపోవడంతో కార్యాలయాల్లో వాహనాలు మూలన పడుతున్నాయి. 2014లో అప్పటి ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని తీసుకొని అద్దెకు వాహనాలను అధికారులు వినియోగించు కోవచ్చని జీవో విడుదల చేసింది. దాని ఆధారంగా అధికా రులు సొంత వాహన సవారీ లు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అద్దె వాహనాల వినియోగం, ఖర్చులు వివరాలు, కార్ లాక్ బుక్, ఎఫ్ టి ఏ రికార్డ్స్ తదితర అంశాలను ఉన్న తాధికారులు పరిశీలించి ప్రజా ధనాన్ని కాపాడాల్సిన అవ సరం ఎంతైనా ఉంది.